# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

బుధవారం WEDNESDAY 5.3.2025

కరీంనగర్ KARIMNAGAR

పేజీలు: 14+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14+8 Pages NIPUNA supplement

సంపుటి (Volume): 14 ǁ సంచిక (Issue): 249 ǁ వెల (Price) రూ.6.50


PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


షష్ఠి

బుధవారం, సూర్యోదయం: 6-32, సూర్యాస్తమయం: 6-24. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర ఋతువు ఫాల్గుణ మాసం శుక్ల పక్షం తిథి: షష్ఠి పగలు 12-52 వరకు. నక్షత్రం: కృత్తిక రాత్రి 1-09 వరకు. వర్జ్యం: పగలు 1-52 నుంచి పగలు 3-22 వరకు. రాహుకాలం: పగలు 12-27 నుంచి పగలు 1-56 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-03 నుంచి పగలు 12-51 వరకు. అమృతకాలం: రాత్రి 10-53 నుంచి రాత్రి 12-23 వరకు.

## సుంకాల సంకటం



కెనడా, మెక్సికో, చైనాపై ట్రంప్ టారిఫ్‌ల మోత

ప్రతీకారంగా యూఎస్‌పై డ్రాగన్, కెనడా సుంకాలు › 7

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

## ఎమ్మెల్యేలపై అనర్హత కేసు

# స్పీకర్‌కు సుప్రీం నోటీసు!

## హైకోర్టు రిజిస్ట్రార్ ద్వారా జారీ చేస్తామన్న ధర్మాసనం

ప్రతి అంశం ఆపరేషన్ సక్సెస్ పేషెంట్ మృతి అన్నట్టుగా ఉండకూడదు. (ఫిరాయింపుదార్ల అనర్హతపై నిర్ణయం తీసుకోవడానికి) సముచిత సమయం అంటే అసెంబ్లీ గడువు ముగిసే వరకా? ప్రజాస్వామ్యంలో ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగాలా? అప్పుడు ప్రజాస్వామ్య సూత్రాలకు ఉన్న విలువ ఏమిటి?. ప్రజలు చట్టం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందో అని మాత్రమే ఎదురుచూడరు. ఆ నిర్ణయం ఎటువంటి ప్రభావం చూపుతుందన్నదానిపైనా ఆసక్తి కలిగి ఉంటారు.

ఈ కేసులో ప్రతివాదులకు అధికారికంగా (ఫార్మల్) నోటీసులు అందలేదు కాబట్టి జవాబు ఇవ్వలేకపోయాం అన్నారు. వారి అభ్యంతరం సాంకేతికపరమైనది అనడంలో సందేహం లేదు. సహజ న్యాయసూత్రాలను అనుసరించకుండా పిటిషన్లపై నిర్ణయం తీసుకున్నారంటూ తరువాత అభ్యంతరాలు వ్యక్తం కాకూడదు. అందువల్ల ప్రతివాదులందరికీ అధికారికంగా నోటీసులు జారీచేస్తాం.

*- విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం*



- సముచిత సమయం అంటే అసెంబ్లీ ముగిసేవరకా?
- అట్లయితే ప్రజాస్వామ్య సూత్రాలకు విలువేమున్నది?
- ఆపరేషన్ సక్సెస్, పేషెంట్ డెడ్.. అనే తీరు సరికాదు
- శాసనసభ స్పీకర్ జాప్యంపై ప్రభుత్వ వైఖరి తెలపాలి
- పార్టీ ఫిరాయింపు కేసులో సుప్రీంకోర్టు వ్యాఖ్యలు
- స్పీకర్, స్పీకర్ కార్యాలయం, అసెంబ్లీ కార్యదర్శి, ఈసీ, ప్రభుత్వానికి నోటీసులిస్తామన్న ధర్మాసనం
- తదుపరి విచారణ 25కు వాయిదా

హైదరాబాద్, మార్చి 4 (నమస్తే తెలంగాణ): పార్టీ ఫిరాయింపునకు పాల్పడిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకోవడంలో అసెంబ్లీ స్పీకర్ ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారంటూ దాఖలైన పిటిషన్లపై తమ వైఖరిని తెలియజేయాలని సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ కేసులో సకాలంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నదని, అలా కాకుండా 'శస్త్ర చికిత్స విజయవంతం.. కానీ రోగి మృతి' అన్నట్టుగా జరగకూడదని వ్యాఖ్యానించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతను కోరుతూ దాఖలైన ఫిర్యాదులపై అసెంబ్లీ గడువు ముగిసేంత వరకూ నిర్ణయం తీసుకోకుండా ఉండరాదని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ మసీహాతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా కోర్టు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు, స్పీకర్ కార్యాలయానికి, అసెంబ్లీ కార్యదర్శికి, ఎన్నికల సంఘానికి కూడా నోటీసులు జారీచేసింది. అలాగే కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలకు కూడా నోటీసులు జారీచేసిన ధర్మాసనం తదుపరి విచారణలోగా తమ సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. ఈ నెల 22వ తేదీ నాటికి కౌంటర్లు దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశించిన ధర్మాసనం తదుపరి విచారణను ఈ నెల 25కు వాయిదా వేసింది.

### ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారు

విచారణ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ స్పందిస్తూ 'ప్రతి అంశం ఆపరేషన్ సక్సెస్ పేషెంట్ మృతి అన్నట్టుగా ఉండకూడదు. (ఫిరాయింపుదార్ల అనర్హతపై నిర్ణయం › 5వ పేజీలో







*యాదాద్రి భువనగిరి జిల్లా హనుమాపురంలో చెరువు వట్టిపోయిన కారణంగా సాగునీరందక ఎండిపోయిన తమ పొలాన్ని చూపుతున్న రైతు కుటుంబం*

# అడుగంటిన చెరువులు

## 76% చెరువుల్లో 25% లోపే నీళ్లు

- మళ్లీ సాగు సంక్షోభంలోకి తెలంగాణ
- చెరువులను నింపకపోవడంతోనే దుస్థితి
- రాష్ట్ర భౌగోళిక స్థితి, సాగు విధానాలపై అవగాహనలేని రేవంత్‌రెడ్డి సర్కారు
- భద్రాద్రి జిల్లాలో 90% ఎండిన చెరువులు
- ఎండుతున్న బోర్లు.. రైతులకు కష్టాలు

హైదరాబాద్, మార్చి 4 (నమస్తే తెలంగాణ): చెరువే తెలంగాణ ఆదరువు. ఊరుమ్మడి బతుకుదెరువు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ చెరువులను విస్మరించింది. ఫలితంగా సమృద్ధిగా వర్షాలు కురిసినా, చెరువు ఎండింది. దాంతో పంటలు ఎండిపోయే దుస్థితి నెలకొన్నది. ఉమ్మడి పాలననాటి గడ్డు పరిస్థితులను నేడు తెలంగాణ ఎదుర్కొంటున్నది. సాధారణంగా నేల లోపలి పొరలు, రాళ్ల స్వభావమే భూగర్భజలం లభ్యమయ్యే పరిస్థితులను, రీచార్జిని నిర్దేశిస్తుంటాయి. గట్టి రాతిపొరలు, నేలపొరలు ఉన్న ప్రాంతాల్లో నీరు నిలవడానికి, పారడానికి కావాల్సిన గుణాలు తక్కువ. ఇసుక రాతిపొరలు, వదులైన నేలపొరలు ఉన్నచోట భూగర్భజలాల లభ్యత ఎక్కువ. నీటి రీచార్జి ప్రక్రియ సులభంగా, వేగంగా కొనసాగడమే అందుకు కారణం. తెలంగాణ భౌగోళిక పరిస్థితులను పరిశీలిస్తే, రాష్ట్రంలో 80% గట్టి రాతిపొరలు ఉండగా.. గోదావరి బేసిన్‌లోనే ఇసుక రాతిపొరలున్నాయి. దానికితోడు రాష్ట్రంలో వర్షపాతం తక్కువ. 4 నెలలపాటే అత్యధిక వర్షపాతం ఉంటుంది. 8 నెలలు వర్షాలు ఉండవు. ఇక్కడ కుంభవృష్టి వానలు కురిసినా భూమిలోకి ఇంకేది › 6వ పేజీలో

### బ్యాంకు వేధింపులు..రైతు ఆత్మహత్యాయత్నం

- 27 ఏండ్ల కిందట తండ్రి తీసుకున్న రుణం కట్టాలని నోటీసు
- రుణం చెల్లించినట్టు చెప్పినా వినకుండా వేలానికి సిద్ధం
- కాళ్ల మీద పడ్డా కనికరించని బ్యాంకు అధికారులు › 2
- తట్టుకోలేక పురుగుమందు తాగిన దివ్యాంగ రైతు వెంకన్న
- జిల్లా దవాఖానలో చావు బతుకుల మధ్య అన్నదాత

## ఒకేరోజు 4 బోర్లు!




- రైతు సోదరుల విఫల యత్నం
- వేసిన బోర్లు అన్నీ ఫెయిల్
- రెండెకరాల కోసం తండ్లాట
- మీదపడ్డ మరో లక్షన్నర అప్పు

రామారెడ్డి, మార్చి 4 : వేసవికి ముందే భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. పొట్టదశకు వచ్చిన యాసంగి పంటలు ఎండిపోతున్నాయి. సాగునీరందక రైతులు నానా అవస్థలు పడుతున్నారు. పంటలను కాపాడుకొనేందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నా ఫలితం లేకుండా పోతున్నది. ఎండుతున్న పంటలను కాపాడుకునేందుకు ఆ రైతు సోదరులు భగీరథ ప్రయత్నం చేసినా ఫలించలేదు. పాతాళానికి చేరిన గంగమ్మను భువిపైకి తెచ్చేందుకు ఒక్కరోజే నాలుగు బోర్లు వేసినా చుక్క నీటి జాడ దొరకలేదు. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో రైతులు ఎకరానికి దాదాపు రూ.25 వేల › 6వ పేజీలో

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

- 9:05 గంటల తర్వాత నో ఎంట్రీ
- గంట ముందే సెంటర్‌లోకి అనుమతి
- 8:45 గంటలకు విద్యార్థులకు ఓఎమ్మార్ షీట్ అందజేత › 9
- 1,532 పరీక్షాకేంద్రాల ఏర్పాటు
- నిఘా నేత్రంలో ఎగ్జామ్ సెంటర్స్






# రియల్టీపై పిడుగు!



- ఎల్‌ఆర్‌ఎస్ ముసుగులో కొత్త నిబంధన తెచ్చిన సర్కారు
- నీటివనరుల చుట్టూ 200 మీటర్ల వరకు ప్లాట్ల పరిశీలన
- రెవెన్యూ, ఇరిగేషన్ ఎన్‌వోసీల జారీ తర్వాతే క్రమబద్ధీకరణ
- జీవో 168 ప్రకారం గరిష్ఠంగా 50 మీటర్ల బఫర్‌జోన్
- పరిధి నాలుగురెట్లు పెంచడంపై సర్వత్రా ఆందోళన

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, మార్చి 4 (నమస్తే తెలంగాణ): ఏడాదికిపైగా కునారిల్లుతున్న హైదరాబాద్ మహానగర రియల్ రంగంపై మరో పిడుగు పడింది. ఈ రంగంలో నెలకొన్న స్తబ్దతతో కొనేవారు లేక చివరకు చిన్న చిన్న ప్లాట్లు అమ్మి ఆ కమీషన్ ద్వారా జీవనోపాధి పొందే లక్షలాది మంది రియల్ మధ్యవర్తులు ఆర్థిక కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ నేపథ్యంలో భూ క్రమబద్ధీకరణ పథకం (ఎల్‌ఆర్‌ఎస్) ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం తాజాగా తెచ్చిన కొత్త నిబంధన లక్షలాది ప్లాట్ల యజమానుల్లో ఆందోళన రేకెత్తిస్తున్నది. నగరంలో ప్లాట్ల యజమానుల పరిస్థితి పెనం మీద ఉంటే తాజా నిబంధనతో పొయ్యిలో పడినట్లయిందని అంద రూ వాపోతున్నారు. ముఖ్యంగా చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లలో సైతం గతంలో నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాలు (ఎన్‌వోసీ) ఇచ్చి హైడ్రా కూల్చివేతల సందర్భంగా తూచ్... అన్న రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల చుట్టూ తిరిగి మళ్లీ ఎన్‌వోసీలు తీసుకురావాలనే షరతు ప్లాట్ల యజమానుల్లో దడ పుట్టిస్తున్నది. ఈ ఆర్థిక సంవత్సరంలో లోటు ఖజానాను నింపుకొనేందుకు కాం గ్రెస్ సర్కారు చేస్తున్న ఎల్‌ఆర్‌ఎస్ హడావుడి దరఖాస్తుదారుల కంటి › 8వ పేజీలో

### మరో 2 వేల కోట్ల అప్పు



- ఆర్బీఐ నుంచి తెచ్చిన రేవంత్ సర్కారు
- 15 నెలల్లో దాదాపు లక్షన్నర కోట్ల అప్పు › 12



చాంపియన్స్ ట్రోఫీ

## ఫైనల్‌లోకి టీమిండియా

- కంగారూలను కంగారెత్తించిన 'కింగ్'
- సెమీఫైనల్లో భారత్ ఘన విజయం › 14
- వరుసగా మూడోసారి టైటిల్ పోరుకు



*హైదరాబాద్‌లోని ప్రజాభవన్ ముందు మంగళవారం ధర్నా కోసం వచ్చిన మినీ అంగన్‌వాడీ టీచర్లను అడ్డుకుంటున్న పోలీసులు*

## అంగన్‌వాడీల అర్ధాకలి

పది నెలలుగా అందుతున్నది సగం జీతమే

- పెంచిన వేతనమూ చెల్లించని ప్రభుత్వం
- రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కూ అతీగతీ లేదు › 5
- మినీ అంగన్‌వాడీ టీచర్ల ఆందోళన బాట
- ప్రజాభవన్‌లో ధర్నా.. పోలీసుల అడ్డగింత
- ఆందోళనకు రాకుండా ఎక్కడికక్కడ అరెస్ట్

## రాయలసీమ లిఫ్ట్ సక్రమమేనట పాలమూరు అక్రమమట!

- సీమ లిఫ్ట్ పాత ప్రాజెక్టే.. పర్యావరణ అనుమతి అవసరమే లేదు
- నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కౌంటర్ దాఖలు చేసిన ఏపీ ప్రభుత్వం
- రేవంత్ సర్కారు తక్షణమే స్పందించాలి: పిటిషన్‌దారు › 3

## కాళేశ్వరం కడితే మేం అడ్డుకున్నమా?

- మేం గోదావరి వృథా జలాలు తీసుకుంటే తప్పేంటి? › 3
- బనకచర్ల నిర్మిస్తాం: ఏపీ సీఎం చంద్రబాబు ప్రకటన
- ఏపీ సీఎం వ్యాఖ్యలపై భగ్గుమంటున్న తెలంగాణవాదులు

## పెన్షన్.. పరేషాన్

నిలిచిపోయిన సదరం సర్టిఫికెట్ల రెన్యూవల్

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయలోపం ఫలితం
- బోదకాలు, పక్షవాతం, ప్రమాదవైకల్య బాధితులకు శాపం
- ఆన్‌లైన్‌లో సమస్యలే కారణమంటున్న అధికారులు › 12
- ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న బాధితులు